క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పాదయాత్ర

చారకొండ: మండల కేంద్రం నుంచి సిర్సనగండ్ల వరకు అచ్చంపేట్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ శనివారం పాదయాత్ర చేపడుతున్నట్లు మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్‌రాంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసీసీ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హాజరవుతునట్లు పేర్కొన్నారు. నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోషణ్ పక్వాడ్‌పై అవగాహన

బల్మూర్: మండలంలోని వీరంరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోషకాహారం తయారీ విధానం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను అంగన్‌వాడీ టీచర్ భారతమ్మ వివరించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు యశోద, ఆశ కార్యకర్త మైలారం యశోద, గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు విరాళం

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల త్రిపుట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు గ్రామానికి చెందిన 7వ వార్డు, 9వ వార్డులకు చెందిన భక్తులు రూ.7 వేలు శుక్రవారం నిర్వాహకులకు అందజేశారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

రెండు గడ్డివాములు దగ్ధం

ఉప్పునుంతల: మండలంలోని గువ్వలోనిపల్లిలో రెండు గడ్డివాములు దగ్ధమైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతులు గుజ్జుల కృష్ణారెడ్డి, పుల్లయ్యలకు సంబంధించిన వ్యవసాయ పొలంలో ఉన్న రెండు గడ్డి వాములకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. మంటలు గమనించిన పరిసర పొలాల రైతులు, గ్రామస్తులు అక్కడకు చేరుకునే లోపే రెండు వాములు పూర్తిగా కాలిపోయాయి. మంటలు వ్యాపించకుండా రైతులు నీళ్లు చల్లి ఆర్పేశారు. మొత్తం రూ.25 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. రైతులకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

20న సర్వసభ్య సమావేశం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 20న సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకట్రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సకాలంలో అధికారులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

ముమ్మరంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు



తాడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రూ.8 లక్షల వ్యయంతో పనులు చేస్తున్నామని ఎంపీపీ శ్రీదేవి, ఎంపీటీసీ సౌందర్యలతలు తెలిపారు. సీసీ రోడ్డు వెంట మొక్కలు నాటిస్తామని వారు పేర్కొన్నారు.

గుండాలలో వైద్య శిబిరం



వెల్దండ: మండలంలోని గుండాలలో శుక్రవారం యెన్నమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ హరికాంత్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 150 మందిని పరీక్షించి మందులను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఆస్పత్రి వైస్ చైర్మన్ అంజన్‌రెడ్డి, నాయకులు పర్వత్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, ఈట ప్రసాద్, డాక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది సలీమ్, బొక్కల శ్రీనువాసులు, రాజు, గణేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: సొంతిల్లు లేని పేదలకు ప్రభుత్వమే స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దళితులు, ఆదివాసీలు, గిరిజనులకు ప్రభు త్వం ఇంటి స్థలాలు మంజూరు చేసి, ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు పనిముట్లతో పాటు రోజు కూలి రూ.600లకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వార్ల వెంకటయ్య, యేసయ్య, రవీందర్ ఉన్నారు.

ఘనంగా ప్రభోత్సవం



మన్ననూరులో



అమ్రాబాద్ మండలంలో జంగంరెడ్డిపల్లిలో కోలాట ప్రదర్శన

మన్ననూర్: పదర మండలం రాయలగండిలో ప్రసిద్ధి చెందిన లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మన్ననూర్ గ్రామం నుంచి ప్రభోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది యువకులు దాతల సహాయంతో రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో అంగరంగ వైభవంగా ప్రభోత్సవం కొనసాగింది. రామాలయం వద్ద ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యువకులు, మహిళలు డీజే, బ్యాండు వాయిద్యాల నడుమ నృత్యాలు, కోలాటం, గొబ్బెమ్మలు ఆడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సెవ్వ బాలయ్య, కార్యనిర్వాహక సభ్యులు గిరిబాబు, దేవేందర్, రంజిత్, జగదీష్, యశ్వంత్, శేఖర్, అరుణ్, మధు గ్రామస్తులు శేఖర్, బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, అంబనారాయణ, రవి ఎంపీటీసీలు బాలమ్మ, శ్రీనివాసులు, రహీం తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాటాల ప్రదర్శన

అమ్రాబాద్: పదర మండలం రాయలగండి లక్ష్మీచెన్నకేశవస్వామి జాతరకు వివిధ గ్రామాల నుంచి ప్రభోత్సవాలు తరలుతున్నాయి. రెండో రోజు శనివారం జాతరలో కోలాటాల పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీలో పాల్గొన్న వారికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జెడ్పీటీసీ డాక్టర్ అనురాధలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య చెన్నకేశవస్వామిని దర్శించుకొని పూజలు చేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య నాయకులు

మన్ననూర్: ఆర్యవైశ్యులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయంపై ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్‌లోని వివేకానంద విగ్రహం ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చిత్రపటాలకు ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు సత్యనారాయణ పద్మజా, వెంకటరమణ సంబు శోభ, ఎంపీటీసీ రహీం, రమేష్, కుమార స్వామి, శ్రీనువాసులు, భాస్కర్, సరిత, భాగ్యమ్మ, శివాజీ, గోపాల్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఉప్పునుంతల: మండలంలోని మామిళ్లపల్లికి చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ కడారి రామలక్ష్మమ్మ కుమారుడు రామస్వామితో కలిసి శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, నాయకులు నర్సింహ్మారెడ్డి, నర్సింహ్మారావు, ప్రశాంత్‌రెడ్డి, తిర్పతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ



సంకల్ప పత్రాలను చూపుతున్న విద్యార్థులు

కొల్లాపూర్: ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం కళాశాల ఆవరణలో స్వీప్ క్యాంపెయిన్ అండ్ ఓటర్ ఎంగేజ్‌మెంట్ యాక్టివిటీస్‌లో భాగంగా విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఓటరు ప్రాధాన్యతను తెలియజేసే సంకల్ప పత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ మాట్లాడారు. ప్రజాస్వామ్య పాలనలో మంచి నాయకులను ఎన్నుకునేందుకు ఓటు హక్కు ఎంతో కీలమన్నారు. అంతకుముందు కళాశాలలో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. వినియోగదారుల ఆవశ్యకత గూర్చి అధ్యాపకులు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ కురుమయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం: కేసు నమోదు

తెలకపల్లి: మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైన ఘటనపై శుక్రవారం కేసు నమోదైంది. హెడ్‌కానిస్టేబుల్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గౌని లలిత(38) ఓ ఫంక్షన్ హాల్‌లో వంట పనిచేస్తోంది. ఈ నెల 9న సరుకుల కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో మహిళకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. బంధువుల, తెలిసిన వాళ్లలో ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో మహిళ బావ మాధవయ్య శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడుతాం



డీటీ పరువునాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

బల్మూర్: ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడుతామని సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడారు. మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 26లో 15 ఏళ్ల కిందట ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాల కోసం ఐదు ఎకరాల భూమి సేకరించినా గత ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయకుండా చేసిందని విమర్శించారు. ఈ స్థలంలో ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని అర్హులైన పేదలకు స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో పాటు మండల వ్యాప్తంగా పేదలకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని లేని యెడల సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ పరుశునాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు లాల్ అహ్మద్, ఆంజనేయులు, బాబర్, రాజు, మాసయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాగర్‌కర్నూల్‌లో నిర్వహించనున్న సభలో బీసీ రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలని జిల్లా బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీసి సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నాలుగు దశాబ్దాల నుంచి ఉద్యమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కాళ్ళ నిరంజన్, వెంకటేశ్వర్లు, సుధాకర్‌గౌడ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ‘పది’ పరీక్షలు నిర్వహిస్తాం

పెద్దకొత్తపల్లి: పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహిస్తామని ఎంఈఓ చంద్రుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు మొత్తం 566 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు ఉంటాయని తెలిపారు. మండల కేంద్రంలో 9 ప్రభుత్వ పాఠశాలలు కేజీవీబీ, గురుకుల పాఠశాల, రెండు ప్రైవేటు పాఠశాలలో 566 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏ సెంటర్‌లో 200 మంది, ప్రాథమిక పాఠశాల బీ సెంటర్‌లో 168 మంది, మూడో సెంటర్‌లో ఆల్‌సైంట్ మాడల్ స్కూల్‌లో 198 మంది విద్యార్థులు పరీక్షలక హాజరుకానున్నారని వివరించారు. అన్ని కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

జైభీం దీక్షలు ప్రారంభం

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక బాబుజగ్జీవన్‌రాం కమిటీహాల్‌లో శుక్రవారం వంకేశ్వరం నిరంజన్ అధ్యక్షతన జైభీం దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దళిత నాయకుడు నిరంజన్ మాట్లాడుతూ మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు దీక్ష చేస్తామన్నారు. కాన్షీరాం, బాబుజగ్జీవన్‌రాం, మహాత్మాజ్యోతిబాపూలే, అంబేద్కర్ జయంతిల సందర్భంగా ఏప్రిల్ మాసాన్ని పవిత్రమాసంగా భావిస్తామన్నారు. కార్యక్రమంలో దేవరపాగ బంగారయ్య, కొత్త పరశురాములు, శివ, గంగాధర్, వంకేశ్వరం శ్రీనివాసులు, నిరంజన్, భాస్కర్, వెంకటస్వామి, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



కల్వకుర్తి మండలం తాండ్రాలో వీడ్కోలు పలుకుతున్న విద్యార్థులు



చంద్రకల్ ఉన్నత పాఠశాలలో

పెద్దకొత్తపల్లి: మండలంలోని చంద్రకల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎటువంటి భయాందోళనకు గురికావొద్దన్నారు. ప్రశాంత వాతావరణంతో పరీక్ష రాయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికల్, తాండ్రా గ్రామాల్లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పది పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు.

రామాజిపల్లిలో సామూహిక హోమం



హోమంలో పాల్గొన్న గ్రామస్తులు

బల్మూర్: మండలంలోని రామాజిపల్లి భక్తాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం సామూహిక హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు చేశారు. ఈ సందర్భంగా పండితులు మండప ఆరాధన, మహాస్నపనం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

సకల సౌకర్యాలతో పునరావాసం



మాట్లాడుతున్న ఎఫ్ఆర్ఓ గురుప్రసాద్

మన్ననూర్: అమ్రాబాద్ పులుల రక్షిత అభయారణ్యం సరిహద్దు ప్రాంతం నుంచి తరలించే గ్రామాల ప్రజలకు సకల సౌకర్యాలతో పునరావాసం కల్పిస్తామని ఎఫ్ఆర్ఓ గురుప్రసాద్ అన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబైలు, కొల్లం, కొమ్మెనపెంట గ్రామాల ప్రజలకు ఏటీసీఏ పథకంలో భాగంగా పెద్దకొత్తపల్లి మండలం బాచారం సమీపంలో పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు. సార్లపల్లి గ్రామస్తులకు పునరావాసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి కుటుంబానికి ఐదెకరాల వ్యవసాయ భూమితో పాటు పక్కా ఇల్లు తదితర సౌకర్యాలు సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే వటువర్లపల్లి గ్రామంతో పాటు అటవీ సరిహద్దు గ్రామాల్లో కూడా ఆర్థిక పరమైన సర్వే నిర్వహించి, పునరావాసం ఏర్పాట్లు చేస్తామన్నారు. కాగా, అటవీ సరిహద్దు ప్రాంతంలో నిర్బంధం, అనుకూలంగా లేని వాతావరణ పరిస్థితుల్లో తాము ఇక్కడ ఉండలేమని.. గ్రామం వదిలి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని 90 శాతం గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. సమావేశంలో ఎంపీడీఓ మోహన్‌లాల్, ప్రత్యేకాధికారి వెంకటయ్య, ఎఫ్ఎస్ఓలు భాగ్యమ్మ, వాసవి, ఎఫ్‌బీఓలు ముత్యాలు, తేజశ్రీ, రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, పునరావాస కమిటీ సభ్యులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న సీఈ సూర్యనారాయణ

దోమలపెంట: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని భూగర్భ కేంద్రం సీఈ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం దోమలపెంట ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడాపోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రికెట్ టౌర్నమెంట్ నిర్వాహకుడు ఇజాజ్ అహ్మద్‌ను ఆయన అభినందించారు. మొదటి బహుమతి రూ.50,116లు కటకం వెంకటేశ్, రెండో బహుమతి రూ.25,116 ఇమ్రాన్ సమకూర్చారు. టోర్నమెంట్ షీల్డ్‌లను ఎంపీటీసీ మల్లికార్జున సౌకర్యంతో అందజేయనున్నారు. కార్యక్రమంలో గురువయ్య, కమలయ్య, లవకుమార్, శ్రీను, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కూలీలకు జాబ్‌కార్డులు మంజూరు చేస్తాం



మర్రిపల్లిలో పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

వెల్దండ: జాతీయ ఉపాధి హామీ పథకంలో కొత్తగా పనికి వచ్చే వారికి జాబ్‌కార్డులు మంజూరు చేస్తామని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెదురుపల్లి, అజిలాపూర్, బైరాపూర్ తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులను యాన పరిశీలించి మాట్లాడారు. కూలీల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో కూలి డబ్బులు చెల్లించాలని సిబ్బందికి సూచించారు. వేసవికాలంలో వ్యవసాయ పొలాల్లో వాల్లు కట్టలు, పొలం చదును చేయుట, కంపచెట్లు తొలగింపు పనులను చేస్తునట్లు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపీఓ ఈశ్వర్, ఈసీ దేవేందర్‌గౌడ్, కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

చారకొండ: మండల కేంద్రంలోని మర్రిపల్లిలో ఉపాధి పనులను ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ పరిశీలించారు. కూలీలకు పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. అనంతరం గ్రామాల్లో నర్సరీలను పరిశీలించి వాటి సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యదర్శి రవి శంకర్ తదితరులు ఉన్నారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు



హోమం నిర్వహిస్తున్న దంపతులు

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల వేంకటేశ్వరస్వామి త్రిపుట దేవాలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సుప్రభాతం, పంచామృతాభిషేకం, గణపతిపూజ, వాస్తుదేవత ఆహ్వానం, సుదర్శన ఆవాహనం, హోమం నిర్వహించారు. అతిపురాతనమైన దేవాలయ చరిత్ర అందరికి తెలిసేలా గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి ఆలయ చరిత్రను పుస్తక రూపంలో వెలుగులోకి తెచ్చారు. ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. హోమం అనంతరం భక్తులకు ప్రసాదాలు, అన్నదానం చేశారు. వేదపండితులు హోమాన్ని గ్రామానికి చెందిన రైతు సమన్వయసమితి మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి దంపతులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు రామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శేకర్ రెడ్డి, రామచంద్రయ్యగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

సారా విక్రయిస్తే చర్యలు



వెల్దండ: సారా విక్రయిస్తే చర్యలు తప్పవని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని అల్లంతోటబావితండా, కల్యాణవాగు తండా, ఎంజీతండా, పిల్లికండ్లతండాలో శుక్రవారం ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. సారా తయారు చేస్తున్న స్థావరాలను గుర్తించి తయారీ సామగ్రిని ధ్వంసం చేశారు. నిల్వచేసిన 1400 లీటర్ల బెల్లం పానకం పారబోశారు. సారా తయారీ కేంద్రాల్లో 22 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి, సిబ్బంది మహేష్,, రాఘవేందర్, మాధవి, పరుశురాం తదితరులు ఉన్నారు.

స్థలాన్ని పరిశీలించిన డీఎల్‌పీఓ



తెలకపల్లి: మండలంలోని రాకొండ గ్రామాన్ని శుక్రవారం డీఎల్‌పీఓ వరలక్ష్మి సందర్శించారు. గ్రామంలో సర్వే నెంబర్ 278లో మూడు కుంటల స్థలంలో గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం అధికారుల నుంచి అనుమతి తీసుకున్నాడు. మూడు కుంటల భూమిలో ఇతరులకు ప్లాట్లు చేసి అమ్మేందుకు ప్రయత్నిస్తున్నాడని గ్రామస్తులు పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో డీఎల్‌పీ గ్రామాన్ని సందర్శించి 278 సర్వే నెంబర్‌లో భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

బొడ్రాయికి ప్రత్యేక పూజలు



వెల్దండ: మండలంలోని అంతిరెడ్డిపల్లిలో శుక్రవారం బొడ్రాయికి, పోచమ్మ దేవతలకు వేదపండితులతో మండలి పూజలు నిర్వహించారు. ఇటీవల గ్రామంలో బొడ్రాయి, ధ్వంజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. నెల రోజులు పూర్తి కావడంతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. ఇంటింటి నుంచి నీటిబిందెలతో బొడ్రాయికి అభిషేకం చేశారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కర్ణాకర్‌రెడ్డి, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, తిరుపతయ్యయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పెద్దలు, ఆయా కుల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా కాన్షీరాం జయంతి

కల్వకుర్తిరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరాం జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బహుజనులకు రాజ్యాధికారం కాన్షీరాం నిరంతరం పోరాడారాని వక్తలు కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు శ్రీశైలం, జంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

